**International Theatre Institute ITI**
**World Organization for the Performing Arts**

**ప్రపంచ రంగస్థల దినోత్సవ సందేశం 2020, షాహిద్ నదీమ్**

**27 మార్చి , 2020**

**తెలుగు (అనువాదం)**

---

## షాహిద్ నదీమ్, పాకిస్తాన్

**రంగస్థలమే దేవాలయం**

ప్రపంచ రంగస్థల 2020 సందేశం రాయటం నాకు ఎంతో గౌరవంగా ఉంది. ఇది ఎంతో వినయ పూర్వకమైన భావన కానీ, అదే విధంగా ఎంతో ఉత్సాహం కలిగించే ఆలోచన కూడా ఎందుకంటే, ఎంతో ప్రభావవంతమైన మరియు మా కాలంలో ప్రపంచ రంగస్థలానికి ప్రాతినిధ్యం వహించిన పాకిస్థానీ రంగస్థలం, పాకిస్తాన్ కూడా అంతర్జాతీయ రంగస్థల సంస్థ చేత గుర్తింపు పొందబడింది. ఈ గౌరవం రంగస్థల కీర్తి చిహ్నమైన మదీహ గౌహర్[1] , అజోక రంగస్థల[2] వ్యవస్థాపకురాలు, రెండేళ్ల క్రితం పరమపదించిన నా జీవిత భాగస్వామికు కూడా లభిస్తుంది. అజోకా బృందం చాలా సుదీర్ఘ కాలం కఠినమైన దారిలో నడిచింది , వాస్తవంగా, వీధుల నుండి రంగస్థలానికి . కానీ ఆది ఎన్నో రంగస్థల సమూహాల కథ. నేను ఖచ్చితంగా చెప్తాను .ఇది అంత తేలికైన లేక మృదువైన పయనం కాదు. ఇది ఎప్పుడూ సంఘర్షణే.

ఎన్నో సైనిక నిరంకుశత్వాలని , మతపరంగా దారుణమైన దాడులను చవిచూసి , మేము ఎన్నో వేల ఏళ్ళ చరిత్ర, వారసత్వాన్ని పంచుకున్న మా పొరుగు దేశమైన భారతదేశంతో మూడు యుద్ధాలు చేసిన ఒక ముస్లిం ఆవాస ప్రాతినిధ్య దేశం నుండి నేను వచ్చాను. ఈనాడు మనము ఇంకా కవల సోదరులైన పొరుగు దేశంతో , పూర్తిస్థాయిలో చెలరేగుతున్న యుద్ధంతో ఇప్పటికీ భయంలో బ్రతుకుతున్నాము., చివరికి ఒక అను యుద్ధంతో కూడా ఎందుకంటే, రెండు దేశాలకి ఇప్పుడు అణ్వాయుధాలు ఉన్నాయి.

మనము కొన్నిసార్లు సరదాకి అంటాము, “చెడు సమయం రంగస్థలానికి మంచి సమయం అని". సవాళ్ళను ఎదుర్కోవటానికి ఎటువంటి కొరత లేదు, ప్రతివాదనలను బహిర్గతం చేయగలగాలి ,యదార్ధ స్థితిని చెరిపి వేయాలి.నా రంగస్థల బృందం, అజోకా ,ఇంకా నేను,36 సంవత్సరాల నుంచి ఈ బిగుతైన తాడు మీద నడుస్తూనే ఉన్నాము.వాస్తవంగా ఇది,వినోదానికి, విద్యకు మధ్య సమతుల్యత కాపాడటానికి, వెతకడానికి, గతం నించి నేర్చుకోవటానికి , భవిష్యత్తుకు సంసిద్ధులుగా తయారుచేయటానికి మధ్య , సృజనాత్మక రహిత భావం, అధికారంతో సాహసోపేతమైన ఘర్షణలు మధ్య, సామాజికంగా క్లిష్టమైన, ఆర్ధికంగా అనుకూలమైన రంగస్థలం మధ్య, సామాన్య ప్రజలకు చేరటానికి, సూత్రధారులు అవ్వటానికి మధ్య, సమతుల్యత పాటించటానికి ఇది ఎంతో బిగుతైన ముడి. ఎవరైనా ఏం చెప్తారంటే రంగస్థల రూపకర్త ఒక గారడీవాడు, మాంత్రికుడు అయ్యి ఉండాలి అని .

పాకిస్తాన్లో ప్రస్ఫూటంగా పవిత్రత, అపవిత్రత మధ్య ఒక విభజన ఉండేది. అపవిత్రులకు మతపరంగా ప్రశ్నించటానికి ఎటువంటి ఆస్కారం లేదు. కానీ, పవిత్రులకు బహిర్గత చర్చ , కొత్త ఆలోచనలకు అవకాశం లేదు.

---

[1] మదీహ్ గౌహర్ (1956 – 2018) : నాటక దర్శకురాలు, నటి,స్త్రీవాది మరియు అజోకా థియేటర్ వ్యవస్థాపకురాలు , నాటకం లో మాస్టర్స్ డిగ్రీ పట్టభద్రురాలు, రాయల్ హెల్లోవే కాలేజీ, లండన్ నుండి, పాకిస్తాన్ ప్రభుత్వం నుండి ఉతీర్ణతా పతకాన్ని, నెథర్లాండ్స్ నుండి ప్రిన్స్ క్లాస్ అవార్డు అందుకున్నారు.

[2] అజోకా థియేటర్ : 1984లో స్థాపించబడింది. పంజాబీ అజోకా అంటే “సమకాలీకులు ” అని అర్ధము. దాని రేపెట్రోయిరే లో మత పరమైన సహనము, శాంతి, లైంగిక హింస, మానవ హక్కులు లాంటి అంశాలు నాటకాల్లో చేర్చబడ్డాయి

ఇంకా చెప్పాలంటే, సంకుచిత స్థాపనలు కళ మరియు సంస్కృతిని వాటి "పవిత్రమైన ఆటల"కు ఎల్లలు దాటినట్లుగా పరిగణిస్తాయి. కాబట్టి, ప్రదర్శించే కళాకారులు ఆటలాడే ప్రదేశం, ఎన్నో అడ్డంకులతో ఉన్న పరుగు పందెం లాగా ఉంటుంది. వాళ్ళు , మొదట, వారి ప్రతిభలను మంచి ముస్లింలుగా కట్టుబడి ఉండే పౌరులుగా నిరూపించుకోవాలి. ఇంకా, నృత్యం, సంగీతం, నాటకం ఇస్లాంలో "అనుమతి" ఇస్తారని చెప్పటానికి కూడా ప్రయత్నం చేయాలి. అందుకనే చాలా ఎక్కువ సంఖ్యలో అనుసరించే ముస్లింలు, అప్పటి నుండి సంగీతం, నాటకం, వాళ్ల రోజు వారి జీవితాల్లో భాగమైనప్పటికీ ప్రదర్శనా కళలను ఆరాధించటానికి సుముఖత చూపించటం లేదు. ఇంకా దేనికైతే పవిత్రతను మరియు అపవిత్రతను ఒకే రంగస్థలం మీదకు తెచ్చే శక్తి ఉందో ఆ సామాజిక ఉపసంస్కృతి మీద తడబడుతున్నాము.

1980 లో పాకిస్తాన్ లో సైనిక పరిపాలనా కాలంలో, సామాజికంగా, రాజకీయంగా అసమ్మతికి గురవుతున్న రంగస్థలాన్ని నియంతృత్వ పాలనను సవాలు చేసి, కొంత మంది యువ కళాకారులు అజోకాను ప్రారంభించారు. వాళ్లు గమనించింది ఏమిటంటే, 300 సంవత్సరాల క్రితం మనుగడలో ఉన్న సుఫీబర్డ్[3] ద్వారా వారి భావాలు, కోపం, వేదన చాలా అద్భుతంగా వ్యక్తపరిచారు. ఇతనే గొప్ప సూఫీ కవి బుల్లెహ్ షా[4] . అజోకా తన కవిత్వం ద్వారా అవినీతి రాజకీయ అధికారాన్ని , సంకుచిత మతపరమైన వ్యవస్థను సవాలు చేస్తూం ా రాజకీయంగా భగ్గుమనే ప్రతిపాదనలను చేయగలనని గమనించారు.అధికారులు మమ్మల్ని నిషేధించి, బహిష్కరించగలరు, కాని, గౌరవప్రదమైన ,ప్రఖ్యాత కవియైన బుల్లెహ్ షా లాంటి వారిని కాదు.మేము ఏమి గమనించామంటే అతని జీవితం అతని కవిత్వంలా ఎంత నాటకీయంగా, సమూలంగా ఉందంటే, అది అతనికి జీవితంలో ఫత్వాస్, బహిష్కరణను సంపాదించి పెట్టింది. నేను అప్పుడు బుల్లెహ్షా జీవితం ,పోరాటం గురించి "బుల్హా ", అనే ఒక నాటకాన్ని రాసాను, దక్షిణ ఆసియ అంతటా అతను సామాన్య ప్రజల చేత ఆప్యాయంగా గుర్తించబడుతున్నాడు కాబట్టి బుల్హా, పంజాబి సూఫీ కవుల సంప్రదాయాల నుండి వచ్చాడు, ,చిన్న కవులను వారి కవిత్వం, సాధన ద్వారా పాలకుల అధికారాన్ని నిర్భయంగా సవాలు చేశారు.వాళ్ళు ప్రజల భాషలో ,ఇంకా సామాన్య ప్రజల కోరికల గురించి రాశారు. సంగీతం, నృత్యంలో, వాళ్ళు మోసపూరితమైన మతపర మధ్యవర్తులు ,లక్ష్యాన్ని వదిలి వేస్తూ, మనిషికి, దేవునికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని సాధించట్టానికి ప్రయాణించే సాధనాన్ని,మార్గాన్ని కనుగొన్నారు.వాళ్ళు లింగ, కుల విభేదాలు తిరస్కరించారు, దేవుని ప్రతిరూపంలాగా గ్రహాన్ని అద్భుతంతో చూసారు, లాహోర్ కళా సమితి అది నాటకం కాదు, కేవలం ఒక జీవిత చరిత్ర అని ఆ లేఖనాన్ని తిరస్కరించింది. అయినా, ఆ నాటకం ఒక ప్రత్యామ్నాయ స్థలం, గోథీ సంస్థ, దగ్గర ప్రదర్శించినప్పుడు, ప్రేక్షకులు చూసి, అర్థం చేసుకున్నారు, ప్రజల కవి యొక్క జీవితం, కవిత్వంలోని భావవ్యక్తీకరణను ప్రశంసించారు. వాళ్ళు అతని జీవితాన్ని పూర్తిగా గుర్తించి, కొన్ని సమయాల్లో, వారి స్వంత జీవితాలు, సమయాలతో అన్వయించుకున్నారు.

2001లో ఆ రోజు ఒక కొత్త రంగస్థల ప్రక్రియ జన్మించింది. భక్తి కరమైన ఖవాలి సంగీతం[5], సూఫీ ధమల్ నాట్యం[6] చేస్తూ, స్ఫూర్తి దాయకమైన కవితా పఠనం, ధ్యానపరమైన జికిర్ పఠనం[7], అన్ని నాటకంలో భాగమయ్యాయి. ఒక పంజాబీ సమావేశానికి హాజరవ్వటానికి పట్టణానికి వచ్చిన ఒక సిక్కుల[8] సమూహం,నాటకం చూడటానికి తోసుకొని వచ్చారు. చివరికి రంగస్థలాన్ని ముట్టడించి నటులను ఆలింగనం చేసుకొని, ముద్దుపెడుతూ , ఏడుస్తూ. 1947లో[9] భారతదేశం విభజన తరువాత వాళ్ళు రంగస్థలాన్ని మొదటిసారి ముస్లిం పుంజాబిలతో పంచుకుంటున్నారు, అదే మతపరమైన అంశాల మీద పంజాబ్ విభజనకు దారి తీసింది., బుల్లెహ్ షా ముస్లిం పంజాబిలతో ఎంత చేరువగా ఉన్నాడో, అలాగే మాత , కుల రహిత విభజనకు అతీతంగా సూఫీలతో కూడా చేరువగా ఉన్నాడు.

---

[3]సూఫిజం: ఇస్ లోని మాయాజాల సంప్రదాయం, దేవుని ప్రత్యక్ష వ్యక్తిగత అనుభవం ద్వారా పవిత్రమైన ప్రేమను కనుక్కోవడానికి ప్రయత్నం చేస్తుంది. ప్రపంచ వ్యాప్త సోదరభావం, మత పరమైన ప్రబోధాలు అమలుకు ప్రేరేపించే చాదస్తపు శాసనాల పట్ల వ్యతిరేకత వలన ఇది చాలా ప్రాచుర్యం పొందింది. సూఫీ కవిత్వం ఎక్కువగా సంగీతం లో అందించడం, పవిత్రమైన ప్రేమకు ఉపమానాలుగా మాయజాలిక కలయికను తెలియజేస్తుంది.

4 బుల్లెహ్ షా (1680-1757): ఒక ప్రభావవంతమైన పంజాబీ సూఫీ కవి, క్లిష్టతరమైన వేదాంత అంశాలను సామాన్య భాషలో రాసిన ఆయన, మతపరైనా చాదస్తాన్ని చాలా ఘాటుగా విమర్శించాడు , ఉన్నత పరిపాలనతో కసూరి నగరం నుంచి గెంటివేయబడ్డాడు, భిన్న మతావలంబనం అనే అభియోగం మీద, ఇంకా నగర స్మశాన వాటికలో పాతిపెట్టటానికి నిరాకరించారు. భక్తి, జానపద గాయకుల్లో ప్రముఖులు . మాత విభేదాల వైపుగా ఆరాధించారు.

5 ఖవ్వాలి : భక్తిప్రదమైన సూఫీ కవిత్వం, గాయకుల బృందం చేత ప్రదర్శించారు ( ఖవ్వాలి), సామాన్యంగా సూఫీ దేవాలయాల దగ్గర ప్రదర్శిస్తే, శ్రోతలను అది పరవశ స్థితిలోకి తీసుకువెళుతుంది.

6 ధమ్మాల్: సూఫీ దేవాలయాల దగ్గర పరవసవంతమైన నృత్యం చేస్తూ, మామూలుగా మద్దెల శబ్దం మీద.

7 జిక్కిర్: గానంతో, ప్రార్థనలను పఠిస్తూ, ఆధ్యాత్మిక వెలుగును సాధించుటకు .

8 సిక్కులు: సిఖ్ నమ్మకాని అనుసరించే వారు, పంజాబ్లో 15వ శతాబ్దంలో గురునానక్ చేత కనుగొనబడింది .

9 ఎప్పుడూ జరగని మతపర సంహారాల మధ్య , భారీ స్థాయిలో వలస వెళ్లిన జనాభా కారణంగా 19భక్తిప్రదానమైన 47లో పాకిస్థాన్లోని ముస్లిం రాష్ట్రాన్ని బయటకి చెక్కేశారు.

ఈ మరువలేని ప్రసిద్ధ ప్రదర్శన తరువాత బుల్కేహ్ షా వారి భారతీయ సుదీర్ఘ ప్రదర్శన జరిగింది. అందమైన కాంతులతో భారతదేశంలో భాగమైన పంజాబ్ యాత్రలో ప్రారంభమైన , "బుల్హా " రెండు దేశాల మధ్య కదం తొక్కుతున్న ఉద్రిక్తల సమయంలో, కూడా, భారత దేశం మొత్తం పొడవు, వెడల్పు అంతటా ప్రదర్శించారు, పంజాబి గురించి ఒక్క పదం కూడా తెలియని చోట్ల కూడా ప్రేక్షకులు నాటకం లోని ప్రతి కదలికను ప్రేమించారు. ఒకవైపు రాజకీయ సంభాషణ, రాయబారం ఒక్కొక్కటిగా కనుమరుగవుతుండగా , ప్రదర్శనాశాలల ద్వారాలు , భారత ప్రజల మనస్సులు విశాలంగా చిగురిస్తూనే ఉన్నాయి. 2004లో భారత పంజాబ్ లోని అజోక యాత్ర సమయంలో, పల్లె ప్రేక్షకుల సమక్షంలో చాలా చాలా ఆప్యాయంగా స్వాగతించిన ప్రదర్శన తరువాత,ఒక వృద్ధుడు ప్రసిద్ధి పొందిన సూఫీ పాత్ర ఆడుతున్న నటుడి దగ్గరికి వచ్చాడు. వృద్ధుడు ఒక యువకునితో కలిసి వచ్చి " నా మనుమడు చాలా అనారోగ్యంతో ఉన్నాడు; దయచేసి మీరు అతనికి ఆశీర్వాదం అందిస్తారా" ఆ నటుడు వెనక్కి తీసుకెళ్ళి, చెప్పాడు" బాబాగారు[10], నేను బుల్లెహ్ షా కాదు, నేను ఈ పాత్ర నటిస్తున్న నటుడ్ని మాత్రమే," వృద్ధుడు ఏడవటం మొదలుపెట్టి, చెప్పాడు, "దయచేసి మా మనుమడిని ఆశీర్వదించండి, నాకు తెలుసు మీరు అలా చేస్తే కనుక అతను కొలుకుంటాడు." ఆ వృద్ధుడి కోరిక తీర్చమని మేము నటుడికి సలహా ఇచ్చాము. నటుడు ఆ యువకుని మీద ఆశీర్వాదం అందించారు. వృద్ధుడు తృప్తి చెందాడు. వదిలి వెళ్లిపోతూ అతను ఇలా అన్నాడు " పుత్రుడా, నువ్వు నటుడివి కాదు, నువ్వు బుల్లెహ్ షా ప్రతిరూపానివి, ఆయన అవతారం[11]. ఒక్కసారిగా, నటన లో ఒక పూర్తి కొత్త ప్రక్రియ మాలో ఉదయించింది, నటుడు, అతను లేదా ఆమె ప్రదర్శిస్తున్న పాత్ర యొక్క ప్రతిరూపం అవుతారు.

"బుల్హా" తో 18 ఏళ్ల జరిపిన యాత్రలో, చలనం లేని ప్రేక్షకుల నుంచి మేము ఒక ప్రతిస్పందన గమనించాము, ప్రదర్శన కేవలం వినోదం లేదా పాండిత్యంతో ఉన్న ప్రేరణాత్మక అనుభవం మాత్రమే కాదు ఆత్మను చలికించగల ఆధ్యాత్మిక తిరుగుబాటు. అసలు బుల్లెహ్ షా యొక్క సూఫీ మాస్టర్ పాత్రను ఆడుతున్న నటుడు ఆ అనుభవంతో ఎంత గొప్పగా ప్రభావితమయ్యాడు అంటే అతను తానే సూఫీ కవి అయ్యాడు, రెండు పద్యాల సంపుటలను ప్రచురించారు. నిర్మాణంలో నిమగ్నమైన ప్రదర్శనకారులు ఏమి పంచుకున్నారంటే ప్రదర్శన ప్రారంభమైతే , వాళ్లు బుల్లాహ్ షా ఆత్మ వారి మధ్య ఉన్నట్లు ఇంకా, రంగస్థలం ఎంతో ఎత్తయిన శిఖరాలకు తీసుకెళ్లినట్లు భావించారు. నాటకం గురించి రాస్తున్నప్పుడు ఒక భారతీయ పరిశోధకుడు "రంగస్థలం ఒక పవిత్ర దేవాలయం" అని వ్యాఖ్యానించారు.

నేను లౌకికవాదిని, సూఫీజంలో నా అభిరుచి ప్రముఖంగా సాంస్కృతికం. నేను ఎక్కువ పంజాబి సూఫీ కవుల ప్రదర్శనా, కళాత్మక విషయాల పట్ల ఆసక్తి చూపించేవాడిని.కాని, నా ప్రేక్షకులు, అతివాదులు లేక సంకుచిత స్వభావులు కాకపోయినా నిష్కల్మషమైన మతనమ్మకాలు కలిగి ఉండే వారు. బుల్లెహ్ షా లాంటి కథలను పరిశోధిస్తునప్పుడు అన్ని సంస్కృతుల్లో ఉన్న అటువంటివి మన, రంగస్థల రూపకర్తలు, పరిచయం లేని కాని ఉత్సాహవంతమైన ప్రేక్షకుల మధ్య వారధి అవుతాయి. మనందరం కలిసి రంగస్థల ఆధ్యాత్మిక కోణాలను కనిపెట్టవచ్చు, గతానికి, వర్తమానానికి మధ్య వారధులు ఏర్పాటుచేస్తే, అన్ని సంఘాలు, నమ్మకస్థులు, అపనమ్మకస్థులు, నటులు,వృద్ధులు, వాళ్ళ మనవళ్లకు ఒక గమ్యంగా మంచి భవిష్యత్తుకు దారి తీస్తుంది.

నేను బుల్లెహ్స్ కథను ఎందుకు పంచుకుంటున్నానంటే , మా సూఫీ రంగస్థలం లాంటి ప్రక్రియను కనిపెట్టటం ఎలా ఉంటుందంటే, ఒక వైపు రంగస్థలం మీద ప్రదర్శిస్తూ, మేము కొన్ని సార్లు మా నాటకం లోని సిద్ధాంతం, సామాజిక మార్పుకు దూతలలాగా మా పాత్రలతో ప్రభావితం అవుతాము, అలా చేసే తరుణంలో, చాలా ఎక్కువ మంది ప్రజలను వదిలేస్తాము. ప్రస్తుత సవాళ్లలో నిమగ్నమైన మన గమనంలో, నాటకం కల్పించే అంతర్లీన ఆధ్యాత్మిక అనుభవాలనే అవకాశాలను మనకు మనమే వదులుకుంటున్నాము. ఈనాటి ప్రపంచంలో విభేదం, అసహ్యం,హింస మళ్ళీ ఒక్క సారిగా పెరిగినందున , దేశాలు మరొక దేశాల పట్ల జాలి పడుతున్నాయి, నమ్మినవారు ఇతర నమ్మకస్థులతో యుద్ధం చేస్తున్నారు, సంఘాలు ఇతర సంఘాలకి వ్యతిరేకంగా ద్వేషాన్ని చిమ్ముతున్నాయి....ఇంకా, ఒక వైపు పిల్లలు పోషకాహార లోపం వలన, సమయానుకూల ఆరోగ్య రక్షణ లేక ,తల్లులు కాన్పులప్పుడు చనిపోతున్నారు, అసహ్యం అనే ఆలోచనాసరళి మనుగడ సాగిస్తోంది. మన గ్రహం వాతావరణం, వాతావరణ విపత్తులలోకి లోలోపలికి చొచ్చుకుపోతోంది ప్రతి ఒక్కరు నాలుగు గుఱ్ఱంమనిషులు అపోకలిప్స్"[12] లోని గుర్రాల సకిలింపు వినగలుగుతున్నారు. మనం మన ఆధ్యాత్మిక శక్తిని పుంజుకోవలసిన అవసరం ఉంది.; మనం బ్రతుకుతున్న ప్రపంచంలో, నివసిస్తున్న గ్రహం మీద బద్ధకాన్ని, ఉదాసీనతని, చెడు ఆలోచనాసరళిని, అత్యాశ, అగౌరవం తో పోరాడాలి. నాటకానికి ఒక పాత్ర ఉంది, ఆదర్శవంతమైనది,

---

10 బాబాజీ : పెద్దవారిని గౌరవించే ఒక భావవ్యక్తీకరణ .

11 అవతార్ : ప్రతిరూపం లేక భూమి మీద పవిత్ర ఉపాధ్యాయుని ప్రత్యక్ష రూపం, హిందూ సంస్కృతి ప్రకారం.

12 ఫోర్ హార్సెమెన్ అఫ్ ది అపోకలిప్స్ జాన్ పాతిమోస్ తన పుస్తక ఆవిష్కరణలో కొత్త ప్రబంధం లోని చివరి పుస్తకం. చాలా సందర్భాలలో, పరిశోధన చేసి గుర్తించబడేవిగా గెలుపు, యుద్ధం, క్షామము, చనిపోవటం అనే నాలుగు సవారీలు ఉన్నాయి అని వివరించారు .

మానవత్వాన్ని దాని సంతతిని అగాధం నుంచి తనంతట తానే పైకి లేవటానికి శక్తినిచ్చి , ఒక చోటికి చేరుస్తుంది . ఇది రంగస్థలాన్ని, ప్రదర్శనా ప్రదేశం నుంచి పవిత్రత స్థాయికి పైకి తీసుకురాగలదు .

దక్షిణ ఆసియాలో, కళాకారులు రంగస్థల వేదిక మీద కాలు పెట్టే ముందు ఆరాధనతో నేలను తాకుతారు ఆధ్యాత్మికత, సంస్కృతి పెనవేసుకునే ఒక ప్రాచీన సంప్రదాయం. ఇది అటువంటి చిహ్నాత్మక సంబంధాన్ని కళాకారుడికి, ప్రేక్షకుడికి మధ్య, గతానికి, భవిష్యత్తుకి మధ్య తీసుకురాగలదు .నాటక రూపకల్పన ఒక పవిత్ర చర్య అవ్వొచ్చు , నటులు ఖచ్చితంగా వారు నటిస్తున్న పాత్రల అవతారాలు అవుతారు. రంగస్థలం ఎంతో ఎత్తున్న ఆధ్యాత్మిక ప్రదేశానికి పైకి తీసుకెళ్లి ఉద్ధరించగల కళ . నాటకానికి ఒక దేవాలయం అయ్యే శక్తి ఉంది , ఆ దేవాలయమే ప్రదర్శనా వేదిక.

---

***ఆంగ్ల భాషా రూపకర్త : షాహిద్ నదీమ్ , పాకిస్తాన్***

***తెలుగు అనువాదం: డా. పి.వి.రాధిక , ఇండియా ,***

***విజయవాడ , ఆంధ్రప్రదేశ్***

***చరవాణి : 9849449735.***

***మెయిల్: radhi3sree@yahoo.co.in***